epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 56 | బుధవారం | 19.06.2024



# ఏం కొనేటట్టు లేదు..!

- ఆమాంతం పెరిగిన కూరగాయల ధరలు
- 15 రోజులు అన్నీ డబుల్ రేట్లు
- అవస్థలు పడుతున్న సామాన్య కుటుంబాలు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :**

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదని ఓ పాట ఉంటుంది. ఈ పాటకు తగ్గట్లుగానే ప్రస్తుత పరిస్థితి ఉంది. ఏ కూరగాయ కొనుగోలు చేయాలన్నా.. జనం భయపడిపోతున్నారు. ముఖ్యంగా ఆకు కూరలు భారీగా పెరిగి పోయాయి. పాల కూర కేజీ రూ. 120 చేరింది. కొత్తిమీర కేజీ రూ. 260 చేరింది. పచ్చిమిర్చి కేజీ రూ.180 చేరింది. దీంతో ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే భయపడతున్నారు. కేవలం 15 రోజుల్లోనే కూరగాయల ధరలు అమాంతం పెరిగాయి. కూరగాయ ఏదైనా రూ.100 పలుకుతున్నట్లు చెబుతున్నారు. కిలో కొనే వారు పావు కిలోతో సరిపెట్టుకుంటున్నారు. టమాటా ధరలు కూడా భారీగా పెరిగాయి. కూరగాయల ఉత్పత్తి తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాపారులు చెబుతున్నారు. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో వానలు బీభత్సం సృష్టించడంతో చాలా చోట్ల కూరగాయ పంటలు నష్టపోయాయి. మహారాష్ట్ర నుంచి వచ్చే టమాటా రాకపోవడంతో కేజీ టమాట రూ.60 పైనే పలుకుతోంది. క్యారెట్, క్యాలీఫ్లవర్, క్యాబేజీ, వంకాయ ధరలు కూడా భారీగానే ఉన్నాయి. కిలో బీట్ రూట్ రూ.80కి పైగా ఉంది. ఉల్లి ధరలు కూడా భారీగా పెరిగాయి. పెరిగిన ధరలతో ప్రజలు పచ్చడి, కోడిగుడ్లు వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే నెల రోజుల పాటు కూరగాయల ధరలు ఇలా ఉంటాయని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. క్యాలీఫ్లవర్ కేజీ రూ. 120, నిమ్మకాయ కేజీ రూ. 200, బెండకాయ కేజీ రూ.100, బీరకాయ కేజీ రూ.140, క్యారెట్ కేజీ రూ.100, అలుగడ్డ కేజీ రూ. 60, ఉల్లిగడ్డ కేజీ రూ.60, బీన్స్ కేజీ రూ.260, సోరకాయ కేజీ రూ.75, క్యాప్సికమ్ కేజీ రూ.140, క్యాబేజీ కేజీ రూ.90, బీట్ రూట్ కేజీ రూ.250, వెల్లుల్లి కేజీ రూ. 500, అల్లం కేజీ రూ. 250 చేరింది. కూరగాయలతో పాటు పప్పుల ధరలు కూడా అధికంగానే ఉన్నాయి. కంది పప్పు, పెసర పప్పు ధరలు ఎక్కువగా ఉన్నాయి. అటు సన్న బియ్యం ధరలు కూడా ఇప్పటికే పెరిగి పోయాయి. దీంతో సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడింది.

## అందరూ సమన్వయంతో పనిచేయాలి 2




## గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి 2

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



## పీహెచ్‌సీల్లో డాక్టర్లు అందుబాటులో ఉండాలి 2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



## పవన్ కోసం.. అంతా వెయిటింగ్ 4

- రాజకీయాల్లో బిజీగా పవర్ స్టార్

General News



## గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి

- **ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి**
- **అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
- **త్వరలో ఐటీడీఏ పాలక మండలి సమావేశం**
- **పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**ములుగు, మన చౌరాస్తా :** గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, త్వరలోనే ఐటీడీఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని , వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని , కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్దులు ఇబ్బందులు ఎదుర్కున్నారు అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, గుత్తి కోయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇప్ప పువ్వు చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తద్వారా గిరిజనులకు ఉపాధి లభించడంతో పాటు అడవి పచ్చదనంగా మారుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వంటి వాటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని, సరిహద్దు దగ్గరగా ఉన్న నేపథ్యంలో జిల్లాలోకి మాదకద్రవ్యాలు వచ్చే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డీడీ పోచాం, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్, ఓ రాజ్ కుమార్, జీసీసీ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డీడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీల్లో డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- **'ధరణి' ప్రక్రియను వేగవంతం చేయాలి**
- **నల్లా కనెక్షన్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ఉన్న ప్రతీ పీహెచ్‌సీలో నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని జాఫర్‌గఢ్ మండలంలో ఆమయ పర్యటించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ దరఖాస్తులను ప్రణాళికా బద్ధంగా, ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుల స్కానింగ్, తదితర ఆధారిత డాక్యుమెంట్ ల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్థానిక మిషన్ భగీరథ కింద ఇచ్చిన ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సంబంధించిన వివరాలను యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆ తర్వాత 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందికి సంబందించిన రిజిస్టర్లను తనిఖీ చేసి, విధులకు రాని వైద్యులపై చర్యలు చేపట్టి, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక కేజీబీవీ పాఠశాల, హాస్టల్ ని పరిశీలించారు. తర్వాత మండలంలోని తిమ్మంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఆయన వెంట ఆర్డీఓ వెంకన్న, డీఈఓ రాము, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఆర్ఐ అనిల్, ఎంపిడిఓ సుమన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు ఉన్నారు.




### అందరూ సమన్వయంతో

## పనిచేయాలి

**– అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లాలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జిల్లా పురోగతిపై ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిపాలన వ్యవస్థను మార్గదర్శకంగా ముందుకు నడపడమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాలు, మండలాల్లో ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు (ప్రజాపాలన, తదితర) పనులను పునః ప్రారంభిస్తామని తెలిపారు. యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకొని, సంబంధించిన శాఖల పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి, చేపట్టిన మౌలిక వసతుల పనులు జిల్లాలో 82 శాతం పాఠశాలల్లో పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాలో పది లక్షల మంది ఉపాధి హామీ పథకం కింద లబ్ధి పొందుతున్నారని, ఈ మేరకు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్సీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విధులకు హాజరు కాని వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు జిల్లా పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాలకు ఎంపికలు

**జనగామ, మన చౌరాస్తా:** స్పోర్ట్స్ స్కూల్ నాలుగవ తరగతిలో ప్రవేశాల కొరకు విద్యార్థిని విద్యార్థులు ఎంపికలకు సిద్ధం కావాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూలు నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎంపిక కార్యక్రమం చేపట్టిందని మండల స్థాయిలో ఎంపికైన వారికి ఈ నెల 29 న జిల్లాస్థాయిలో ధర్మకంచలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, 800 మీటర్స్ రన్, 6 x10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్పుట్, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వంటి అంశాలలో ఉత్తీర్ణులు అవ్వాలని తెలియజేశారు. స్పోర్ట్స్ స్కూల్లో చేరే విద్యార్థులు 2015, సెప్టెంబర్ 1వ తేదీ నుండి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుండి స్టడీ సర్టిఫికెట్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. 10 పాస్ ఫోటోలు, మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము వంటి ధ్రువీకరణ పత్రములతో అర్హత గల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే ఎంపికలకు ఈనెల 29వ తేదీన ఉదయం 8:30 గంటలకు ధర్మ కంచ లోని మినీ స్టేడియంలో హాజరు కావలసిందిగా సూచించారు



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**– కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ (నర్మెట), మన చౌరాస్తా :** మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి పురస్కారం పొందిన నర్మెట మహిళా సంఘాలు, సంబంధిత సెర్ప్ అధికారులు, బ్యాంక్ అధికారులు కలెక్టర్‌ను కలిసి సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లాలోని నర్మెట మండలంలో డి.ఆర్.డి.ఏ సెర్ఫ్ కింద మహిళా సంఘాలు సాధించిన ప్రగతిని అభినందిస్తూ హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ధనసరి అనసూయ మహిళా సంఘ ప్రతినిధులను, మండల ఏపీఎం, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్‌ను ఘనంగా సన్మానించినట్లు , పురస్కారాలు ప్రదానం చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో డీపీఎంలు, ఏపీఎంలు, బ్యాంకు మేనేజర్, నర్మెట మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అమెరికా ప్రతినిధులతో 'అనురాగ్' ఒప్పందం

**అమెరికా దేశం ఫీనిక్స్ నగరంలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులతో అనురాగ్ యూనివర్సిటీ ప్రతినిధులు ఉన్నత విద్యా పరిశోధన రంగాల్లో పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు. మంగళవారం హైదరాబాద్ నగర శివారు ఘట్కేసర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సీఈవో ఎస్. నీలిమ, డైరెక్టర్ (స్ట్రాటజీ) అనురాగ్ పల్లా తదితరులు పాల్గొన్నారు.** *- జనగామ, మన చౌరాస్తా*




**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

**సెల్ : 9676400812**



## ఆర్టీసీ బస్ ను ప్రారంభించిన సీతక్క

**ఏటూరునాగారం, మన చౌరాస్తా:** ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంగణం లో మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి వెళ్లే బస్ ను మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం బస్ లో ప్రయాణించి కలెక్టర్, ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏటూరు నాగారం మండల కేంద్రములో బస్ డిపో ఏర్పాటు, ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న బస్ స్టాండ్ ను మోడల్ బస్ స్టాండ్ గా తిరిచిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

### అంగన్వాడీ టీచర్ కుటుంబానికి సాయం..

ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన అంగన్ వాడీ టీచర్ హత్యకు గురి కాగా.. ఆమె కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి రూ.50 వేల చెక్కును అందించారు.

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం వినతి

**ములుగు, మన చౌరాస్తా :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కెటాయించాలని ములుగు జర్నలిస్టులు మంత్రి సీతక్కను కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలోని ఏటూరునాగారానికి వచ్చిన ఆమెకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నిర్మాణ దశలో ఉన్న ప్రెస్‌క్లబ్ భవనానికి కూడా ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇందుకు మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు నూక ప్రభాకర్, వెంకటేశ్వర్లు, వెంకన్న, భిక్షపతి, బోడసత్యం, ప్రతాప్, ప్రవీణ్, కృష్ణ, గంపల శివ పాల్గొన్నారు.



## పన్నులు చెల్లించండి

**హనుమకొండ, మన చౌరాస్తా :** బల్దియా వ్యాప్తం గా ఉన్న అన్ని మీ సేవా కేంద్రాల్లో ప్రజలు పన్నులు చెల్లించవచ్చునని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో రెవిన్యూ అధికారులు డిప్యూటీ కమిషనర్ లతో రెవిన్యూ సంబంధిత అంశాల పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ మాట్లాడుతూ 66 డివిజన్ ల వ్యాప్తం గా ఉన్న గృహ యాజమాన్యాలకు డిమండ్ నోటీసులు అందజేయాలని, సాంకేతిక కారణాల వల్ల ఇటీవల మీ సేవా కేంద్రాల్లో పన్నులు చెల్లింపు ప్రక్రియ నిలిచిపోగా అవకాశాన్ని పునరుద్ధరించడం జరిగిందని, జూలై 1 నుండి యదావిధిగా మీ సేవా కేంద్రాల తో పాటు వార్డు ఆఫీసర్ కార్యాలయాలలో కూడా పన్నులు చెల్లించవచ్చున్నారు. 12 మీ సేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపులు చేయవచ్చునని బల్దియా కు చెందిన షాపు లీజు లకు దస్త్రాన్ని తనకు పంపించాలని, నీటి పన్ను చెల్లింపు లపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# పవన్ కోసం వెయిటింగ్

మన చౌరాస్తా, సినిమా : మొన్నమొన్నటి దాకా రాజకీయాల్లో తిరిగిన బాలయ్య త్వరలోనే సెట్స్ కి వస్తారంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి. మరి పవన్ కల్యాణ్ పరిస్థితి ఏంటి ? ఆయన మళ్లీ మేకప్ వేసుకునేది ఎప్పుడు? ఆయన సినిమాల స్టేటస్ ఏంటి? అంటూ ఆరాలు మొదలయ్యాయి. ఇంతకీ పవర్ స్టార్ మనసులో ఏముంది? పదేళ్ల కష్టానికి ఫలితం దక్కిందని హ్యాపీగా ఉన్నారు పవర్‌స్టార్ ఫ్యాన్స్ . పొలిటికల్‌గా అంతా ఓకే, మరి పెండింగ్‌లో ఉన్న సినిమాల సంగతేంటి? పవన్‌కల్యాణ్ మనసులో ఏముంది? ఈ సినిమాలను ఎప్పుడు కంప్లీట్ చేస్తారనే చర్చలు మాత్రం ఆగడం లేదు. పవన్‌కల్యాణ్ ఎంతో ఇష్టపడి స్టార్ట్ చేసి, స్పీడ్‌గా చేసిన ఓజీ ప్రాజెక్ట్ ప్రోగ్రెస్ గురించి కూడా వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి.ఓజీ మాత్రమే కాదు, హరిహరవీరమల్లు కూడా ఈ ఏడాదే థియేటర్లలో సందడి చేస్తుందని చాలా సంబరపడ్డారు పవర్ ఫ్యాన్స్. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పవర్‌స్టార్ కాల్షీట్ ఇచ్చేదాన్ని బట్టే ఈ ప్రాజెక్టుల్లో కదలిక రావాలి.త్వరలోనే తన నిర్మాతలను కలిసి సెట్స్ మీదున్న ప్రాజెక్టుల గురించి మాట్లాడాలనుకుంటున్నారట పవర్ స్టార్. హరీష్ శంకర్ ఇప్పుడు రవితేజ మూవీతో బిజీగా ఉన్నారు. ఆ సినిమా పూర్తి చేసి, మళ్లీ ఉస్తాద్ మీద ఫోకస్ చేయడానికి ఆయనకు కొంచెం సమయం పడుతుంది. అందుకే ముందు ఓజీ, ఆ వెంటనే హరి హరవీరమల్లుని కంప్లీట్ చేస్తారు పవర్ స్టార్. ఫైనల్‌గా హరీష్ సెట్స్ లోకి వెళ్తారన్నది క్రిటిక్స్ అబ్జర్వేషన్..!